విద్యార్థుల్లో సృజనత్మాకత ను వెలికి తీయాలి -టీజీ ఎఫ్ డీసీ డీ ఎం శ్రీశ్రావణి

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 13: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసి వారిని ప్రోత్సహించాలని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టీజీ ఎఫ్ డీసీ) డివిజనల్ మేనేజర్ శ్రీశ్రావణి అన్నారు. జైపూర్ మండలంలోని కుందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టి జి ఎఫ్ డి సి డివిజనల్ మేనేజర్(డీ ఎం) శ్రీ శ్రావణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ టీచర్ చిప్ప కుర్తి శ్రీనివాస్ శిక్షణతో మెలకువలు నేర్చుకున్న విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగులు, కళాకృతులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత సంవత్సరం టీజీఎఫ్ డిసీ ఆధ్వర్యంలో సీ ఎస్ ఆర్ కింద ఈ పాఠశాలకు

కావలసిన మౌలిక సౌకర్యాలు కల్పించామని, ఈ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పటికీ అందిస్తామని డీ ఏం అన్నారు. అనంతరం టి జి ఎఫ్ డి సి అధికారులను పాఠశాల హెచ్ ఎం,ఉపాధ్యాయులు సన్మానించారు.

ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ప్లాంటేషన్ మేనేజర్లు గోగు సురేష్ కుమార్ (మంచిర్యాల రేంజ్), వి సునీత (బెల్లంపల్లి రేంజ్), పాఠశాల ఉపాధ్యాయులు, వాచర్ లు సాయి కిరణ్,రాకేష్,షాహిద్, సంజీవ్,సిబ్బంది పాల్గొన్నారు.

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు ఎస్కే మస్తాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జనసముద్రం న్యూస్ మార్చి 13 హుజూర్నగర్ నియోజకవర్గం హుజూర్నగర్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద కవితక్క పేరుతో అర్చన కార్యక్రమం అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం అనాధలు పేదలు వృద్ధులు మరియు భక్తులకు సుమారు 400 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది . ఈ సందర్భంగా ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకై కవితక్క కృషి చేస్తున్నారు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జనాభా ప్రతిపాదన బీసీలకు స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని పోరాడుతున్నారు నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న కవితక్క ఆ భగవంతుడు మరిన్ని శక్తి సామర్థ్యాలు ఆయురారోగ్యాలు సంపాదించాలని కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు కే గోవర్ధన్ సుధాకర్ లక్ష్మణ్ నరసింహారావు రాజేష్ నాగ శేఖర్ శంకరాచారి వేణు భిక్షం ములకలపల్లి రాంబాబు నాగార్జున శ్రీను వెంకటేష్ ప్రభాకర్ వీరస్వామి పన్నీరు యాంకయ్య నజీర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణవాసులూ.. ఎండలతో జర జాగ్రత్త..!

నేటి నుంచి వచ్చే ఐదు రోజులు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక..

జనసముద్రం న్యూస్:(మార్చి 13)హుజురాబాద్. ఈ నెల 13 నుంచి 18 వ తేది వరకు వడగాలులు విస్తాయని, కొన్ని జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయనివెల్లడి. అలాగేఖమ్మం,కొత్తగూడెం,వరంగల్, ములుగు, పెద్దపల్లి,హన్మకొండ, మహబూబాబాద్,కరీంనగర్,జగిత్యాల,నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్,ఆసిఫాబాద్,మంచిర్యాల,వనపర్తి, గద్వాల్,నారాయణపేట్ జిల్లాల్లో41నుంచి43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

జన్నారం మండల పొనకల్ పట్టణ ప్రజలకు

హోలీ శుభాకాంక్షలు తెలిపినపొనకల్ పట్టణ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్

ఖానాపూర్ నియోజకవర్గం ,జనసముద్రం న్యూస్ మార్చి 13 జన్నారం మండలం పొనకల్ పట్టణ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ఆడబిడ్డలకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు శ్రేయోభిలాషులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ హోలీ పండుగని ఎంతో సంతోషంగా రంగులతో ఆనందంగా జరుపుకోవాలని వారు కోరారు రాబోవు తరాలకు కాముని పౌర్ణిమ సందర్భంగా కాముని ఆటపాటలను సంప్రదాయాలను ముందు తరాలకు తెలియజేస్తూ ఎంతో సంతోషంగా జరుపుకోవాలని పొనకల్ పట్టణ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ కోరారు.

సింగర్‌గా మారిన కేంద్రమంత్రి బండి సంజయ్ ,మోదీ కోసం ప్రత్యేక గీతం

జనసముద్రం న్యూస్:(మార్చి 13)హుజురాబాద్. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ కోసం ప్రత్యేక గీతాన్ని ఆలపించి అందరి దృష్టిని ఆకర్షించారు.ఈ గీతంలో మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ,దేశానికి ఆయన అందించిన సేవలను గీత రూపంలో వ్యక్తం చేశారు.సాధారణంగా రాజకీయ నాయకులు ప్రసంగాల ద్వారా తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు. అయితే,బండి సంజయ్ ఈసారి పాట ద్వారా తన భావాలను వ్యక్తీకరించడం విశేషంగా మారింది. ఈ గీతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది.ప్రజలు పెద్ద ఎత్తున స్పందించడంతో పాటు, బీజేపీ కార్యకర్తలలో నూతనోత్సాహాన్ని నింపింది.ఈ ప్రత్యేక గీతం ద్వారా బండి సంజయ్ మోదీపై తన గాఢమైన అభిమానాన్ని,విశ్వాసాన్ని స్పష్టంగా వ్యక్తం చేశారు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 13 మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం గజగట్లపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరిపారు. డీఈవో చీకోటి రేవంత్, ఎంఈఓ చికోటి అక్షర, ప్రధానోపాధ్యాయుడు గిరుకుల ప్రణీత్, 11 మంది ఉపాధ్యాయులు వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు.

ట్రాఫిక్ అవగాహన పార్కుతో ప్రమాదాల నివారణ

జిల్లా కలెక్టర్ పమేల సత్పతి..

జనసముద్రం న్యూస్:(మార్చి 13)హుజురాబాద్. ట్రాఫిక్ పార్కు సందర్శించడం ద్వారా పిల్లలకు అవగాహనతో పాటు ప్రమాదాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.తిమ్మాపూర్ లోని రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో గల పిల్లల ట్రాఫిక్ అవగాహన పార్కును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం సందర్శించారు.జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ పార్కులో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ట్రాఫిక్ పట్ల పిల్లలకు అవగాహన కలిగించే అన్ని రకాల బోర్డులు,గుర్తులు,సిగ్నల్స్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు.నమూనా ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసి అక్కడ అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన చర్యలు వివరించే బోర్డు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.అన్ని పాఠశాలల విద్యార్థులు ఈ ట్రాఫిక్ పార్కు సందర్శించేలా చూడాలని తెలిపారు.చిన్నప్పటి నుండే ట్రాఫిక్ అవగాహన వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ట్రాఫిక్ పార్క్ లో ఏర్పాటు చేసిన ప్రతి గుర్తు గురించి పిల్లలకు వివరించాలని అన్నారు.పార్కు డివైడర్లలో పూల మొక్కలు నాటించాలని సూచించారు.పార్కు సందర్శించేందుకు వచ్చిన పాఠశాల విద్యార్థులను పలకరించారు.ట్రాఫిక్ సిగ్నల్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు.అనంతరం ఇక్కడ ఉన్న క్యాంటీన్ ని పరిశీలించారు.స్వశక్తి కేంద్రాల ద్వారా ఈ క్యాంటీన్ నిర్వహించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్,ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్,జిల్లా రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం,డిటివో శ్రీకాంత్ చక్రవర్తి,ఎంవిఐ రవికుమార్,తహసిల్దార్ విజయ్,ఎంపీడీవో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

తాజ్పూర్ లో మోల్లమాంబ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.13) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్పూర్ లో కవయిత్రి మోల్లమాంబ జయంతి సందర్భంగా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామ స్థానిక తాజా మాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్ ప్రజాప్రతి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలతో వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలకు మిఠాయిలు పంపించేశారు. ఈ సందర్భంగా బొమ్మారపు సురేష్ మాట్లాడుతు కవయిత్రి మోల్లమాంబ గొప్పతనాన్ని వర్ణిస్తూ అలాగే ఈ జయంతి వేడుకను ప్రస్తుత ప్రభుత్వం అధికారికంగా జరపాలని తెలంగాణ ప్రభుత్వానికి కోరారు.ఈ కార్యక్రమంలో తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు బొమ్మారపు కొండల్,పల్లెపాటి రామస్వామి,పండుగ కిరణ్,రాంపల్లి అరుణ్ మరియు కుమ్మర సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.